క్రైస్తవుల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రాధాన్యం

- సికింద్రాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావు గౌడ్


క్రైస్తవుల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న పద్మారావు గౌడ్

రెజిమెంటల్‌బజార్, మే 6(ఆంధ్రజ్యోతి): కేంద్రంలో ఏ ప్రభుత్వం ఉన్నా వారిపై ఒత్తిడి తెచ్చి క్రైస్తవుల సంక్షేమం కోసం కృషి చేస్తామని సికింద్రాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి తీగుళ్ల పద్మారావు గౌడ్ అన్నారు. సోమవారం సికింద్రాబాద్ ఎస్‌పీజీ చర్చి పారిష్ హాల్‌లో తెలంగాణ ఫుడ్స్ మాజీ చైర్మన్ మేడే రాజీవ్ సాగర్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రైస్తవుల ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పద్మారావుగౌడ్ మాట్లాడుతూ... క్రైస్తవ, మైనారిటీల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇచ్చి అభివృద్ధి చేసిందన్నారు. చర్చిలు, క్రైస్తవుల శ్మశానవాటికలను అభివృద్ధి చేసిందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో తనను ఆశీర్వదించి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సీఎస్ఐ, ఫ్రీ మెథడిస్ట్, బాప్టిస్ట్, సాల్వేషన్ ఆర్మీ, క్యాథలిక్ అసోషియేషన్, దళిత సంఘాల ప్రతినిధులు, పాస్టర్లు లెనార్డు, తినకరాన్, ఆనంద్‌కుమార్, సుదర్శన్, జాకబ్, బిషప్ జాకబ్, గడ్డం సోలోమన్, జాన్ రవీంద్ర, రాబర్ట్ సూర్యప్రకాశ్, సునీల్, డేవిడ్‌రాజ్, ఆల్ ఇండియా క్యాథలిక్ మాజీ అధ్యక్షులు ఆండ్రూ క్లైవర్ పాల్గొన్నారు.

ఎన్ఆర్ఐల మద్దతు

పార్లమెంట్ ఎన్నికలలో ఎన్ఆర్ఐల మద్దతు పద్మారావు గౌడ్‌కు ఉందని ఎన్ఆర్ఐ బీఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు అనిల్ కుర్మాచలం అన్నారు. సోమవారం సికింద్రాబాద్‌లో పద్మారావు గౌడ్‌ను కలిసి ఎన్ఆర్ఐలు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో ఎన్ఆర్ఐ బీఆర్ఎస్ యుకె అధ్యక్షుడు అశోక్ గౌడ్ దూసరి, ఎన్ఆర్ఐ బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

'కేసీఆర్‌తోనే రాష్ట్రాభివృద్ధి'

బంజారాహిల్స్: కేసీఆర్‌తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందని జూబ్లీహిల్స్ కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్ అన్నారు. ఫిలింనగర్ క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్, బీజేపీకి చెందిన పలువురు యువకులు ఆయన సమక్షంలో సోమవారం బీఆర్ఎస్‌లో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సికింద్రాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావుగౌడ్ విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

అమీర్‌పేట: బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావు గౌడ్‌ను గెలిపించాలని అమీర్‌పేటలో డివిజన్ అధ్యక్షుడు హన్మంతరావు ఆధ్వర్యంలో సోమవారం ఆ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం చేట్టారు.

బీజేపీతోనే సుపరిపాలన

- కేంద్ర మంత్రి రామ్‌దాస్ అథవాలే


సనత్‌నగర్‌కు వచ్చిన రామ్‌దాస్ అథవాలేను సన్మానిస్తున్న బీజేపీ నాయకులు


సమావేశంలో మాట్లాడుతున్న ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ లక్ష్మణ్

అమీర్‌పేట, మే 6(ఆంధ్రజ్యోతి): సుస్థిర ప్రభుత్వం ఏర్పడితేనే ప్రజలకు సుపరిపాలన అందుతుందని పది సంవత్సరాల నరేంద్ర మోదీ పాలన చూసి బీజేపీని గెలిపించాలని కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత శాఖ సహాయ మంత్రి రామ్‌దాస్ అథవాలే కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం బీజేపీ సనత్‌నగర్, అమీర్‌పేట డివిజన్‌లో చేపట్టిన భారీ బైక్ ర్యాలీ నిర్వహించింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన రామ్‌దాస్ అథవాలే, కిషన్‌రెడ్డికి పార్టీ శ్రేణులు బ్రహ్మరథం పట్టారు. సనత్‌నగర్ నెహ్రూ పార్క్ వద్దకు చేరుకున్న అథవాలేకు పార్టీ శ్రేణులు శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా అథవాలే మాట్లాడుతూ... నరేంద్ర మోదీ పాలన దేశానికే గర్వకారణంగా నిలిచిందన్నారు. అమీర్‌పేట మీదుగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో కలిసి పద్మారావునగర్ తరలి వెళ్లారు.

ఎస్ఆర్‌నగర్‌లో మాజీ ఎమ్మెల్యే కాట్రగడ్డ ప్రసూన కిషన్‌రెడ్డిని తన నివాసం ఎదుట ఆపి అభివాదం చేశారు. కార్యక్రమంలో మాజీ మంత్రి మర్రి శశిధర్ రెడ్డి, బూర్గుల శ్యామ్‌సుందర్ గౌడ్, వడ్డెపల్లి నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

'కిషన్‌రెడ్డి గెలుపుఖాయం'

బౌద్ధనగర్, మే 6(ఆంధ్రజ్యోతి): బీజేపీ అభ్యర్థి కిషన్‌రెడ్డి గెలుపు ఖాయమని ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్ అన్నారు. సోమవారం వారాసిగూడలోని సికింద్రాబాద్ నియోజకవర్గ బీజేపీ కార్యాలయంలో జరిగిన కోర్ కమిటీ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. అన్నిబూత్ కమిటీ సభ్యులు వారివారి ప్రాంతాల్లో పర్యటించి ఇంటింటికీ వెళ్లి పదేళ్లలో ప్రధాని నరేంద్రమోదీ చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలన్నారు. కిషన్ రెడ్డి సికింద్రాబాద్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దారని, ఆయన గెలుపు కోసం నాయకులు, కార్యకర్తలు కష్టపడి చేయాలన్నారు. గారడి మాటలు చెప్పే కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలను ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. ఈనెల 10న నగరంలో తలపెట్టిన ప్రధానమంత్రి నరేంద్రమోదీ బహిరంగసభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో రాజస్థాన్ బీకనీర్ ఎమ్మెల్యే తారాచంద్ సరస్వతి, మహంకాళి సికింద్రాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి, పార్లమెంట్ ప్రబారి చంద్రశేఖర్, రాష్ట్ర కార్యవర్గసభ్యుడు పి.రవిప్రసాద్‌గౌడ్, కన్వీనర్ కందాడి నాగేశ్వరరెడ్డి, మాజీ మేయర్ బండ కార్తీకరెడ్డి, ఉపాధ్యక్షుడు రాచమల్ల కృష్ణమూర్తి, కనకట్ల హరి, డివిజన్ అధ్యక్షులు హన్మంత్‌ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.


అమీర్‌పేటలో ఇంటింటి ప్రచారానికి బయలుదేరిన టీడీపీ నాయకులు

కిషన్‌రెడ్డి గెలుపు కోసం టీడీపీ ప్రచారం

అమీర్‌పేట, మే 6(ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి కిషన్‌రెడ్డి గెలుపు కోసం సనత్‌నగర్ టీడీపీ మాజీ ఎమ్మెల్యే, పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కాట్రగడ్డ ప్రసూన సోమవారం అమీర్‌పేటలో పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసూన మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్రమోదీ ఆశీస్సులతో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఎన్నో నిధులను తీసుకొచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశారన్నారు. మల్కాజిగిరిలో ఈటల రాజేందర్, సికింద్రాబాద్‌లో కిషన్‌రెడ్డి, హైదరాబాద్ పార్లమెంట్‌లో మాధవీలత గెలవడం ఖాయమన్నారు. కార్యక్రమంలో శ్రీపతి సతీష్, శ్రీనివాస్ యాదవ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

తల్లి మందలించిందని యువతి ఆత్మహత్య

యూసుఫ్‌గూడ, మే 6 (ఆంధ్రజ్యోతి): తల్లి మందలించిందని ఓ యువతి ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ఈ సంఘటన మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. కార్మికనగర్ ఎల్ఆర్ కిశోర్ హైస్కూల్ వెనుక ప్రాంతంలో కర్రా రవి, స్వప్న దంపతులు నివాసం ఉంటున్నారు. వీరికి జగదీష్, సాయి వైష్ణవి అనే ఇద్దరు పిల్లలు ఉన్నారు. వీరిద్దరూ ఇంటర్మీడియట్ మధ్యలో ఆపేశారు. ఈ నెల 5వ తేదీ స్వప్న కూకట్‌పల్లిలోని తల్లి ఇంటికి వెళ్లింది. వైష్ణవి రాత్రి భోజనం చేయకుండా నిద్రపోతుండడంతో తల్లి కోపపడింది. తరువాత వైష్ణవి పైన ఉన్న గదిలో నిద్రపోయేందుకు వెళ్లింది. 6వ తేదీ ఉదయం 5.50 గంటలకు పైకి వెళ్లిన స్వప్నకు తన కుమార్తె ఫ్యానుకు ఉరివేసుకొని కనిపించింది. వెంటనే చుట్టుపక్కల వారి సహాయంతో యూసుఫ్‌గూడ మ్యాక్స్ ఆస్పత్రికి తరలించారు. అప్పటికే వైష్ణవి మృతి చెందినట్టు వైద్యులు ధ్రువీకరించారు. తన కుమార్తె ఇటీవల కంప్యూటర్ కోర్సు నేర్చుకునేందుకు వెళ్తుందని, తరచుగా ఆలస్యంగా రావడంతో కాస్త కోపగించుకునేదాన్నని, అంతకు మించి ఎలాంటి అనుమానం లేదని స్వప్న పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మద్యం విక్రయిస్తున్న ఇద్దరికి రిమాండ్

యూసుఫ్‌గూడ, మే 6(ఆంధ్రజ్యోతి): అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ఇద్దరిని బోరబండ పోలీసులు రిమాండ్‌కు తరలించారు. పోలీసుల వివరాల మేరకు.. బోరబండ పరిధిలో సీహెచ్.రాములు, సీహెచ్ మరియా ఇద్దరు అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వీరిని పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

కారుతో శబ్దాలు చేసిన ముగ్గురిపై కేసు

బంజారాహిల్స్, మే 6(ఆంధ్రజ్యోతి): పెద్ద శబ్దాలు చేస్తూ కారు నడుపుతున్న ముగ్గురు యువకులపై పోలీసులు కేసు నమోదు చేశారు. జూబ్లీహిల్స్ రోడ్డు నంబరు - 36 నీరూస్ చౌరస్తా వద్ద పోలీసులు వాహనాల తనిఖీలు చేపడుతుండగా ఓ కారు పెద్ద శబ్దం చేస్తూ ప్రమాదకర స్థితిలో కనిపించింది. పోలీసులు కారును ఆపి ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. విచారించగా సయ్యద్ అద్నన్, మహ్మద్ నయీముద్దీన్, ఖాజా అజారుద్దిన్ అని తేలింది. వారిపై మోటారు వెహికల్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

ఖైరతాబాద్, మే 6(ఆంధ్రజ్యోతి): గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని ఖైరతాబాద్ పోలీసులు ఉస్మానియా మార్చురీలో భద్రపరిచారు. ఏఎస్ఐ శ్రీరాములు తెలిపిన వివరాల ప్రకారం... సోమవారం ఉదయం గుర్తుతెలియని ఓ మృతదేహం ఉందని స్థానిక జై భవానీ ఫుడ్ సెంటర్ నుంచి 100 నెంబర్‌కు సమాచారం రాగా పోలీసులు వెళ్లి చూడగా ఆచూకీ లభించలేదు. మృతుడు(45) ఒంటిపై నీలిరంగు జీన్స్ ధరించి ఉన్నాడని పోలీసులు తెలిపారు. ఆచూకీ తెలిసిన వారు ఖైరతాబాద్ పోలీస్‌స్టేషన్‌లో గాని, ఏఎస్ఐ శ్రీరాములును గాని సంప్రదించాలని తెలిపారు.

గుర్తు తెలియని వ్యక్తి దారుణ హత్య

బంజారాహిల్స్, మే 6 (ఆంధ్రజ్యోతి): గుర్తు తెలియని వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. జూబ్లీహిల్స్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. యూసుఫ్‌గూడ మెట్రోస్టేషన్ వద్ద ఓ వ్యక్తి రక్తపు మడుగులో పడి ఉన్నట్టు పోలీసులకు సమాచారం అందింది. పోలీసులు వెంటనే అక్కడకు చేరుకొని బాధితుడిని చికిత్స నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. దుండగులు అతన్ని కర్రలతో తీవ్రంగా కొట్టినట్టు పోలీసులు అనుమానిస్తున్నారు. జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

సనత్‌నగర్, మే 6(ఆంధ్రజ్యోతి): లోఓల్టేజీ కారణంగా రెండు రోజుల క్రితం సనత్‌నగర్‌లోని పలు కాలనీల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడడంతో పాటు విద్యుత్ ఉపకరణాలు దెబ్బతిన్నాయి. దీంతో కాలనీ వాసులు ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. వెంటనే విద్యుత్‌శాఖ అధికారులు 315 కేవీఏ స్థానంలో 500కేవీఏ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేశారు. కొత్తగా ఏర్పాటు చేసిన కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌ను సనత్‌నగర్ ఏఈ శేఖర్ సిబ్బందితో కలిసి పరిశీలించారు.


నిర్మాత శివకంఠమనేనికి పురస్కారం అందజేసిన అతిథులు

దాసరి పేరిట పురస్కారాల ప్రదానం అభినందనీయం

రవీంద్రభారతి, మే 6 (ఆంధ్రజ్యోతి): తెలుగు చలనచిత్ర రంగంలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుని ఈతరం యువతకు ఆదర్శంగా నిలిచిన దాసరి నారాయణరావు జీవితం స్ఫూర్తిదాయకమని వక్తలు పేర్కొన్నారు. సోమవారం కళాదర్బార్ హైదరాబాద్ ఆధ్వర్యంలో ఎలిమెంట్స్ ఎలైట్ స్టూడియోలో డాక్టర్ దాసరి నారాయణరావు 77వ జయంతి నిర్వహించారు. ఈసందర్భంగా దాసరి ప్రతిభా పురస్కారాలను ప్రదానం చేశారు. నిర్మాత శివకంఠమనేనికి పురస్కారం అందజేసి సన్మానించారు. కళా సామ్రాట్ పొత్తూరి రంగారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అతిథులుగా ప్రవీణ్‌కుమా ర్, ఆర్. వేంకటేశ్వరరావు, నాగజ్యోతి, వంశీరామరాజు, రామకృష్ణ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ.. దాసరి పేరిట పురస్కారాలు ప్రదానం చేయడం అభినందనీయమన్నారు. తెలుగు సినీ రంగంలో మరిచిపోలేని మహామనిషి దాసరి అని కొనియాడారు. సభకు ముందు గాయనీగాయకులచే సంగీత విభావరి నిర్వహించారు. దాసరి సినిమాల్లోని గీతాలను ఆలపించి ఆకట్టుకున్నారు.


ఎన్నికల సందర్భంగా బోరబండ బస్టాప్ వద్ద అదనపు బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్న పోలీసులు - యూసుఫ్‌గూడ, మే 6 (ఆంధ్రజ్యోతి)

చోరీ చేసిన బైక్‌పై మొబైల్ స్నాచింగ్, హత్య

- పాత నేరస్థుడితో పాటు మైనర్ అరెస్ట్
- వ్యసనాలకు బానిసైన వారితో మొబైల్ చోరీలు చేయిస్తున్న ముఠాలు

హైదరాబాద్ సిటీ, మే 6 (ఆంధ్రజ్యోతి): చోరీ చేసిన బైక్‌పై తిరుగుతూ మొబైల్ స్నాచింగ్ చేసి, హత్య చేసిన పాతనేరస్థుడితో పాటు అతడికి సహకరించిన మైనర్‌ను అరెస్ట్ చేసినట్లు సీపీ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. బషీర్‌బాగ్ సీసీఎస్ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేసుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. వ్యసనాలకు బానిసైన వారితో మొబైల్ స్నాచింగ్‌లు చేయిస్తున్న ముఠాలను త్వరలోనే పట్టుకుంటామని, పలు కేసుల్లో నిందితులుగా ఉన్నవారిపై పీడీ యాక్ట్‌లు నమోదు చేస్తామని చెప్పారు. నగరంలో చోరీ చేసిన మొబైల్స్‌ను కొన్ని ముఠాలు సూడాన్, శ్రీలంక, మలేషియా దేశాలకు తరలిస్తున్నాయని గుర్తించామని తెలిపారు. త్వరలోనే ఆ ముఠా సభ్యులను అరెస్ట్ చేస్తామని తెలిపారు. గుడిమల్కాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన మొబైల్ స్నాచింగ్, హత్య కేసులో నిందితుడు మహ్మద్ అజీజ్ ఖురేషి అలియాస్ సోహైల్(19)పై గతంలో పలు స్నాచింగ్ కేసులున్నాయి. గోల్కొండ రేషంబాగ్ బంజారాదర్వాజా ప్రాంతంలో నివసించే మహ్మద్ అజీజ్ ఖురేషి (19)టోలిచౌకిలోని చికెన్ సెంటర్‌లో పని చేస్తున్నాడు. ఇతడు ఓ మైనర్ సహకారంతో స్నాచింగ్‌లు చేస్తున్నాడు. రెండు రోజుల క్రితం కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఓ బైక్ చోరీ చేసి దానిపై తిరుగుతూ షైలార్‌దేవ్‌పల్లిలో ఏప్రిల్ 30న ఓ మొబైల్‌ను స్నాచింగ్ చేశారు. రాత్రి 11.30 గంటలకు అత్తాపూర్ ఫ్లిలర్ నెంబర్ 66 వద్ద ఫుట్‌పాత్‌పై కూర్చొని ఫోన్ చూస్తున్న ఇద్దరిని గుర్తించారు. వారి వద్దకు బైక్ ఆపి మైనర్ బాలుడు సనావుల్లా చేతిలోని ఫోన్ గుంజుకున్నాడు. పారిపోతుండగా సనావుల్లా నిందితుల బైక్‌ను అడ్డుకొన్నాడు. దీంతో ఆవేశంతో ఊగిపోయిన మహ్మద్ అజీజ్ ఖురేషీ కత్తితో సనావుల్లా ఛాతీలో పొడిచి పారిపోయాడు. కత్తి గుండెలో గుచ్చుకోవడంతో సనావుల్లా అక్కడికక్కడే చనిపోయాడు. కేసును నమోదు చేసిన పోలీసులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి సీసీటీవీ ఫుటేజ్‌ల ఆధారంగా నిందితుడు అజీజ్ ఖురేషీతో పాటు మైనర్‌ను గుడిమల్కాపూర్ పోలీసులు, సౌత్‌వెస్ట్‌జోన్ టాస్క్‌ఫోర్స్ సిబ్బందితో కలిసి అరెస్ట్ చేశారు. వారి నుంచి చోరీ చేసిన బైక్, రెండు కత్తులు, మూడు ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.

రెచ్చి పోయిన స్నాచర్లు

- నడుచుకుంటూ వెళ్తున్న ఇద్దరి ఫోన్ల అపహరణ

అమీర్‌పేట, మే 6(ఆంధ్రజ్యోతి): సనత్‌నగర్, ఎస్ఆర్‌నగర్ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఆదివారం తెల్లవారుజామున స్నాచర్లు రెచ్చిపోయారు. ఒంటరిగా ఫోన్లో మాట్లాడుతూ నడుచుకుంటూ వెళ్తున్న వారి సెల్‌ఫోన్లను లాక్కొని పరారయ్యారు. హఠాత్తుగా జరిగిన ఈ పరిణామానికి విస్తుపోయిన బాధితులు పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. ఇందుకు సంబంధిచిన వివరాలు ఇలా ఉన్నాయి... భరత్‌నగర్‌లో ఉంటున్న అనంత కేశవరావు తన స్వగ్రామమైన ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం లంకెపల్లి గ్రామంలో ఉంటున్న తల్లితండ్రులు ఓ ప్రైవెట్ ట్రావెల్ బస్సులో పంపిన వస్తువులను తీసుకునేందుకు తెల్లవారుజామున భరత్‌నగర్ ఫ్లై ఓవర్ వద్ద నిల్చోని డ్రైవర్‌తో మాట్లాడుతుండగా వెనుకనుంచి బైక్‌పై వచ్చిన గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు అనంత కేశవరావు ఫోన్‌ను లాక్కొని పారిపోయారు. ఇక్కడ నుంచి బైక్ పై పారిపోయిన స్నాచర్లు గంట వ్యవధిలోనే అమీర్‌పేటలోని మైత్రివనానికి వెళ్లారు. ఇదిలా ఉండగా.. మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలానికి చెందిన శ్వేత అనే యువతి ఎస్ఆర్‌నగర్‌లోని ఓ హాస్టల్‌లో ఉంటూ స్థానిక మెట్రోస్టేషన్‌లోని టికెట్ కౌంటర్‌లో విధులు నిర్వహిస్తోంది. మార్నింగ్ సిఫ్ట్‌కు వెళ్లేందుకు ఫోన్ మాట్లాడుతూ... నడుచుకుంటూ వెళ్తుండగా వెనుక నుంచి బైక్‌పై వచ్చిన స్నాచర్లు ఫోన్‌ను లాక్కొని పరారయ్యారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి నిందితులను గుర్తించేందుకు సీసీ ఫుటేజ్‌లను పరిశీలిస్తున్నారు.

ఆటోలో సెల్‌ఫోన్ చోరీ

పంజాగుట్ట, మే 6(ఆంధ్రజ్యోతి): ఆటోలో ప్రయాణిస్తున్న వ్యక్తి జేబులో నుంచి సెల్ ఫోను చోరీకి గురైంది. ఈ సంఘటన ఆదివారం రాత్రి పంజాగుట్ట పీఎస్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మహారాష్ట్రకు చెందిన భవన నిర్మాణ కార్మికుడు కొద్ది రోజుల క్రితం నగరానికి వచ్చాడు. రాజ్‌భవన్ రహదారిలోని ఓ అపార్ట్‌మెంట్‌లో పనిచేస్తున్నాడు. రాత్రి సోమాజిగూడలోని ఓ టిఫిన్ సెంటర్ వద్ద ఆటో ఎక్కాడు. ఎంఎస్ మక్తాచిల్లా వద్ద ఆటో దిగి చూసుకోగా ఫోన్ కనిపించలేదు. అప్పటికే ఆటో అక్కడి నుంచి వెళ్ళిపోయింది. ఆటో కోసం గాలించినా ఫలితం లేకపోవడంతో సోమవారం పంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

యాప్ ద్వారా డబ్బు

- మోసానికి యత్నించిన యువకుడి అరెస్ట్

బంజారాహిల్స్, మే 6(ఆంధ్రజ్యోతి): సహాయం చేసేందుకు ముందుకొచ్చిన ఉద్యోగిని యాప్ ద్వారా డబ్బు పంపించినట్టు మోసం చేసేందుకు యత్నించిన యువకుడిని పోలీసులు అరెస్టు చేశారు. శ్రీనగర్‌కాలనీలోని ఓ పెట్రోల్ బంక్‌లో జి.మహేష్‌బాబు క్యాషియర్. ఈనెల 5న ఓ యువకుడు వచ్చి యాప్ ద్వారా డబ్బు పంపిస్తాను.. నగదు కావాలని అడిగాడు. మహేష్ ఒప్పుకోకపోవడంతో హాస్పిటల్ పనిమీద వచ్చినట్టు నగదు లేదని బతిమిలాడాడు. దీంతో మహేష్ అతడికి రూ. 12 వేలు ఇచ్చి ఆ డబ్బును స్కానర్ ద్వారా పంపించాలని కోరాడు. నకిలీ యాప్‌లో డబ్బు పంపించినట్టు యువకుడు చూపించాడు. మహేష్ ఫోన్‌లో ఖాతా పరిశీలించగా డబ్బు వచ్చినట్టు కనిపించలేదు. మోసం అని గ్రహించిన మహేష్ ఆ యువకుడిని పట్టుకొని తాను ఇచ్చిన నగదును లాక్కొని అతడిని పోలీసులకు అప్పగించాడు. బంజారాహిల్స్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మెసేజ్ లింక్ పంపించి రూ. 3.47 లక్షలు కాజేత

హైదరాబాద్ సిటీ, మే 6(ఆంధ్రజ్యోతి): మొబైల్‌కు వచ్చిన మెసేజ్‌ను ఓపెన్ చేసిన వ్యాపారి ఖాతా నుంచి సైబర్ నేరగాళ్లు రూ. 3.47 లక్షలు కాజేశారు. నగరానికి చెందిన వ్యాపారి మొబైల్‌కు ఓటీపీ నెంబర్లతో కూడిన మెసేజ్ వచ్చింది. ఈ లింక్‌ను క్లిక్ చేస్తే, యాప్ ద్వారా వెబ్‌సైట్ ప్రత్యక్షమైంది. తర్వాత మీ హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు ఖాతా పిన్ నెంబర్ విజయవంతంగా మారిందని సందేశం వచ్చింది. ఓటీపీ మార్చిన సైబర్ నేరగాళ్లు తర్వాత పలు దఫాలుగా అతడి ఖాతా నుంచి డబ్బులు కాజేశారు. బాధితుడికి బైజూస్, గోఐబిబో, ఎం.షాప్‌టీజీ, రమ్మీసైసి, హౌసింగ్, అమెజాన్, జెప్టాన్, ఫ్లిప్‌కార్ట్‌లలో డబ్బు ట్రాన్స్‌ఫర్ అయిందని సందేశాలు వచ్చాయి. ఇలా బాధితుడి ఖాతా నుంచి పలు దఫాలుగా రూ. 3.47 లక్షలు కాజేశారు. దాంతో బాధితుడు సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు దర్యాప్తు ప్రారంభించారు.

జల్సాల కోసం బైక్‌ల చోరీ

- ఇద్దరు నిందితుల అరెస్ట్
- 14 ద్విచక్రవాహనాలు స్వాధీనం

మదీన, మే 6 (ఆంధ్రజ్యోతి): జల్సాల కోసం బైక్‌లను దొంగిలిస్తున్న ఇద్దరు వ్యక్తులను సౌత్‌ఈస్ట్ టాస్క్‌ఫోర్స్, చాంద్రాయణగుట్ట పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుంచి రూ. 7లక్షల విలువ చేసే 14 బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు. సోమవారం బషీర్‌బాగ్‌లోని పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అడిషనల్ డీసీపీ టి. స్వామి, చాంద్రాయణగుట్ట ఏసీపీ మనోజ్‌కుమార్ వివరాలు వెల్లడించారు.బార్కస్ సలాల నబీల్ కాలనీకి చెందిన షమ్స్ హబీబ్ కుమారుడు షమ్స్ బిలాల్(26) ఆటోడ్రైవర్. మాసబ్‌ట్యాంక్ విజయ్‌నగర్ కాలనీకి చెందిన ఆర్.శ్రీనివాస్ కుమారుడు రాసూరి సుకేశ్వర్ అలియాస్ లోకేశ్ (23) ప్రింటింగ్ ప్రెస్‌లో పనిచేస్తున్నాడు. వీరిద్దరు స్నేహితులు. జల్సాలకు అలవాటు పడిన వీరు డబ్బు కోసం బైక్‌లను దొంగిలించాలని నిర్ణయించుకున్నారు. పథకంలో భాగంగా నాలుగు నెలల కాలంలో సైబరాబాద్, హైదరాబాద్, రాచకొండ కమిషనరేట్ల పరిధుల్లో 14 బైక్‌లను దొంగిలించారు. కేసు నమోదవడంతో దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు. సమావేశంలో చాంద్రాయణగుట్ట ఇన్‌స్పెక్టర్ గురునాథ్, డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

తప్పిపోయిన ఇద్దరు బాలురు

- ప్రభుత్వ హోంకు తరలింపు


బాలుడిని ప్రభుత్వ హోంకు తరలిస్తున్న సికింద్రాబాద్ ఆర్పీఎఫ్ పోలీసులు

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, మే 6 (ఆంధ్రజ్యోతి): ఇంటి నుంచి పారిపోయి సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు చేరుకున్న ఇద్దరు బాలురను ప్రభుత్వ హోంకు తరలించామని సికింద్రాబాద్ ఆర్పీఎఫ్ ఎస్సై మోహక్ మహ్మద్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై వివరాలు వెల్లడించారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో సోమవారం సలీం అనే బాలుడు ఒంటరిగా నిలబడి ఉండగా, ఆ సమయంలో పెట్రోలింగ్ చేస్తున్న సికింద్రాబాద్ ఆర్పీఎఫ్ మహిళా కానిస్టేబుళ్లు వైశాలి, జ్యోతిలు బాలుడిని చేరదీసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ప్లాట్‌ఫాం నెంబరు1 లో తెలంగాణ ఎక్స్‌ప్రెస్ రైలులో దిగిన అనురాగ్ అనే బాలుడిని అదుపులోకి తీసుకుని విచారించారు. ఇంటి నుంచి సికింద్రాబాద్‌కు వచ్చారని విచారణలో వెల్లడైంది. ఇద్దరినీ చైల్డ్ వెల్ఫేర్ కమిటీకి అప్పగించి సైదాబాద్ ప్రభుత్వ హోంకు తరలించామని చెప్పారు. ఎవ్వరు కూడా పిల్లలు తల్లిదండ్రులను విడిచిపెట్టి హైద్రాబాద్‌కు రావద్దని తమ పిల్లల్ని జాగ్రత్తగా చూసుకోవాలని తల్లిదండ్రులకు ఎస్సై సూచించారు.

చెరువులో నుంచి యువకుల మృతదేహాలు వెలికితీత

పహాడీషరీఫ్ మే 6(ఆంధ్రజ్యోతి): చేపల వేటకు వెళ్లి చెరువులో గల్లంతయిన ఇద్దరు యువకుల మృతదేహాలను పోలీసులు బయటకు తీశారు. పహాడీషరీఫ్ ఎస్ఐ భాస్కర్ తెలిపిన వివరాల ప్రకారం.. ఎర్రకుంట బార్కస్‌కు చెందిన ఐదుగురు యువకులు ఆదివారం జల్‌పల్లి చెరువులో చేపల వేటకు వెళ్లారు. చెరువులోగల గుండుపై నిలబడి అబ్దుల్ వవాహెద్, ఉస్మాన్ నహది, మరో యువకుడు చేపలు పడుతున్నారు. కాలుజారి ముగ్గురూ చెరువులో మునిగిపోయా రు. ఒడ్డుపై ఉన్న ఇద్దరిలో ఈత వచ్చిన యువకుడు చెరువులో దిగి ఒకరిని రక్షించాడు. అబ్దుల్ వాహెద్, ఉస్మాన్ నహది మునిగిపోయారు. సోమవారం ఎన్‌డీఆర్ఎఫ్ సిబ్బంది చెరువులో గాలించి ఇద్దరి మృతదేహాలను వెలికితీసి ఉస్మాని యా ఆస్పత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వేర్వేరు ప్రాంతాల్లో ముగ్గురి అదృశ్యం


రాజశేఖర్

మల్కాజిగిరి, మే 6 (ఆంధ్రజ్యోతి): వేర్వేరు ప్రాంతాల్లో ముగ్గురు అదృశ్యమయ్యారు. మల్కాజిగిరిలో ఓ వ్యక్తి, జవహర్‌నగర్‌లో ఓ యువతి, వృద్ధుడు కనిపించకుండా పోయారు. ఓ వ్యక్తి అదృశ్యమైన సంఘటన మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇందిరా నెహ్రూనగర్‌కు చెందిన రాజశేఖర్ (54) ఈ నెల 1న భార్యతో గొడవ పెట్టుకుని ఇంటి నుంచి వెళ్ళిపోయాడు. కాగా కల్లుతాగే అలవాటు ఉన్న రాజశేఖర్ పలుసార్లు ఇదే విదంగా ఇంటినుంచి వెళ్ళి మరుసటి రోజు వచ్చేవాడు. అయితే ఈ నెల 1న ఇంటి నుంచి వెళ్ళిన ఆయన భార్యతో నేను రైల్వే స్టేషన్‌లో పడుకొంటానంటూ చెప్పి వెళ్ళాడు. ఇదే విషయాన్ని కుమారుడు రాఘవేందర్‌కు తల్లి చెప్పడంతో రాఘవేందర్ రైల్వే స్టేషన్‌తో పాటు పరిసర ప్రాంతాలలో తండ్రి ఆచూకీ కోసం వెదికాడు. ఫలితం లేకపోవడంతో సోమవారం మల్కాజిగిరి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు మిస్సింగ్ కేసు నమోదుచేసుకుని ధర్యాప్తుచేస్తున్నారు.

జవహర్‌నగర్‌లో యువతి..


అఖిల

జవహర్‌నగర్, మే 6 (ఆంధ్రజ్యోతి): యువతి అదృశ్యమైన సంఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్‌హెచ్‌వో నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం.. కాప్రా పరిధిలోని ఎల్లారెడ్డిగూడాలో తన్నీరు శ్రీనివాస్ భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తె అఖిల(17)తో కలిసి నివాసం ఉంటున్నారు. శ్రీనివాస్ తాపీ మెస్త్రీ పనులు చేస్తుండగా.. అతని భార్య, కుమార్తె వేరే ఇళ్లలో పనులు చేస్తున్నారు. ఈ నెల 5న తల్లితో కలిసి పనికి వెళ్లి వచ్చిన అఖిల కుటుంబసభ్యులతో కలిసి ఇంట్లోనే పడుకుంది. తెల్లారేసరికే ఎక్కడా కనిపించకపోవడంతో అన్నిచోట్ల వెతికారు. ఎక్కడా అచూకి లభించకపోవడంతో వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

పింఛన్ కోసం వెళ్లిన వృద్ధుడు..


బూస సునీల్

జవహర్‌నగర్, మే 6 (ఆంధ్రజ్యోతి): పింఛన్ తీసుకోవడానికి వెళ్లిన వృద్ధుడు అదృశ్యమైన సంఘటన జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్‌హెచ్‌వో నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం.. దమ్మాయిగూడా సాయిబాబానగర్‌లో నివాసం ఉంటున్న బూస సునిల్(62) భార్య సుశీల కుటుంబసభ్యులతో కలిసి నివాసం ఉంటున్నాడు. ఈ నెల 2న పింఛన్ తీసుకోవడానికి వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు. గతంలో కూడా ఇలాగే ఇంటి నుంచి వెళ్లి 3 రోజుల అనంతరం వచ్చారని ఫిర్యాదులో పేర్కోన్నారు. ఇప్పటివరకు రాకపోవడంతో భార్య ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

వడదెబ్బకు యాచకుడి మృతి

మదీన, మే 6 (ఆంధ్రజ్యోతి): ఎండవేడికి తట్టుకోలేక ఓ వ్యక్తి మృతి చెందాడు. బహదూర్‌పురా పోలీస్‌స్టేషన్ పరిధిలో మెట్రో థియేటర్ చౌరస్తాలో ఓ వ్యక్తి(35) కొంతకాలంగా భిక్షాటన చేస్తూ జీవిస్తున్నాడు. వడదెబ్బకు సోమవారం మెట్రో థియేటర్ ఎదురుగా ఫ్లైఓవర్ కింద మృతి చెందాడు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. వడదెబ్బకు మృతిచెంది ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు. మృతుడి చేతిపై కురుమూర్తి అని పచ్చబొట్టు ఉంది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కొవిషీల్డ్ వ్యాక్సిన్ తీసుకున్న వారిలో గుండెపోటు, బ్రెయిన్ స్ట్రోక్


సమావేశంలో మాట్లాడుతున్న దొంతి నర్సింహా రెడ్డి

పంజాగుట్ట, మే 6(ఆంధ్రజ్యోతి): దేశంలో కొవిషీల్డ్ వ్యాక్సినేషన్ తీసుకున్నవారి మరణాలు పెరుగుతున్నా ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని అవైకేన్ ఇండియా మూవెంట్ రాష్ట్ర ప్రతినిధులు ఆరోపించారు. దేశంలో వ్యాక్సిన్ తీసుకున్న వారిలో సైడ్‌ఎఫెక్ట్స్ లేవు, చాలా అరుదుగా వస్తున్నాయని చెప్పడం సరికాదని, ఇక్కడ దుష్ప్రభావాలను నమో దు చేయడం లేదని సంస్థ ప్రతినిధులు డాక్టర్ దొంతి నరసింహా రెడ్డి, డాక్టర్ ప్రవీణ్ సక్సేన, డాక్టర్ సురేంద్ర రాజు, డాక్టర్ శ్రీసుధ, జర్నలిస్ట్ సరస్వతి కవుల ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో వారు మాట్లాడుతూ.. ఇటీవల బ్రిటిష్ న్యాయస్థానం లో థ్రాంబోసిస్ థ్రాంబోసైటోపెనియా సింధ్రో మ్ (టీటీఎస్)కొవిడ్ టీకాలవల్ల ఏర్పడుతున్న ఒక దుష్ప్రభావంగా వ్యాక్సిన్ తయారీ సంస్థ ఆస్ట్రోజెనికా అంగీకరించిన నేపథ్యంలో కొవిషీల్డ్ టీకాల వల్ల వ్యక్తిగత ఆరోగ్య భద్రతపై వారు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో ఇదే వ్యాక్సిన్‌ను సీరమ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియా తయారు చేసి, విక్రయించిందని, అత్యవసర అనుమతుల పేరుతో పూర్తి స్థాయి క్లినికల్ ట్రయల్స్ చేయకుండానే ఆమోదించబడిన ఈ కొవిడ్ వ్యాక్సిన్లు తీసుకున్న వారి ఆరోగ్య పరిస్థితి బాగోలేదన్నారు. ప్రస్తుతం థ్రాంబోసిస్ విత్ థ్రోంబోసైటోపెనియా సింధ్రోమ్ (టీటీఎస్) అనే దుష్ప్రభావం కరోనా టీకాల వల్ల వస్తుందని తెలుసుకుంటున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వానికి దాని గురించి మే 2021లోనే తెలుసునని, అయినా ఈ విషయాన్ని బయటపెట్టలేదన్నారు. అన్ని కొవిడ్ వ్యాక్సిన్లను శాస్త్రీయంగా సమీక్షించాలని కోరారు. కొవిడ్ వ్యాక్సిన్ల బాధితులందరికీ, వారి కుటుంబ సభ్యులకు సహానష్ట పరిహారం అందించాలని వారు డిమాండ్ చేశారు.

ప్రధాని మోదీ హయాంలో ..

భారతదేశం రూపురేఖలు మారుతున్నాయి

● మల్కాజిగిరి లోక్‌సభ బీజేపీ అభ్యర్థి ఈటల

నేరేడ్‌మెట్, మే 6 (ఆంధ్రజ్యోతి): ప్రధాని మోదీ హయాంలో భారతదేశం రూపు రేఖలు మారుతున్నాయని మల్కాజిగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు. సోమవారం నేరేడ్‌మెట్ డివిజన్ పరిధిలోని యాప్రాల్‌లోని మణి ఎన్‌క్లేవ్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో ఉన్న 76 విమానాశ్రయాలు 153 అయ్యాయని, రైల్వే స్టేషన్లు విమానాశ్రయాల మాదిరిగా అభివృద్ధి చెందుతున్నాయన్నారు. దేశంలో పేదల కోసం 12కోట్ల టాయిలెట్లు కట్టించారన్నారు. జీఎస్‌టీని అమలు చేసిన గొప్ప నాయకుడు మోడీ అని ఆయన కొనియాడారు. ప్రభుత్వం అంటే అభివృద్ధే కాదని, ప్రజల విశ్వాసాలను కాపాడాల్సిన బాధ్యత ఉందన్నారు. దాదాపు ఐదు వందల ఏళ్ల నుంచి ఎదురుచూస్తున్న రామ మందిరాన్ని నిర్మించారని, ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో 11వ స్థానంలో ఉన్న భారతదేశాన్ని 5వ స్థానంలోకి తెచ్చిన ఘనత మోడీకి చెందుతుందని ఈటల చెప్పారు. దేశం సుస్థిరంగా ఉండాలన్నా, మన సంస్కృతి, సాంప్రదాయాలు కాపాడాలన్నా దేశంలో బీజేపీతోనే సాధ్యమన్నారు. మల్కాజిగిరి అభివృద్ధి కోసం అనునిత్యం పాటుపడతానని, ఎల్లప్పుడు అందరికీ అందుబాటులో ఉంటానని, ఈ ఎన్నికల్లో గెలిపించాలని ఈటల ఓటర్లను కోరారు. బీజేపీ డివిజన్ అధ్యక్షుడు డాక్టర్ సత్యనారాయణబాబు, నాయకులు రవీందర్‌రెడ్డి, ప్రసన్న, రాజు, సైనికుల కుటుంబాలు పాల్గొన్నాయి.


ఓల్డ్ మల్కాజిగిరిలో ఈటలకు మద్దతుగా ప్రచారం చేస్తున్న కోడలు క్షమిత

ఈటలకు మద్దతుగా ఇంటింటి ప్రచారం

మల్కాజిగిరి : మల్కాజిగిరి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్‌కు మద్దతుగా ఆయన కోడలు ఈటల క్షమిత సోమవారం ప్రచారం నిర్వహించారు. బీజేపీ జిల్లా స్పోక్స్ పర్సన్ సునీల్‌యాదవ్ ఆధ్వర్యంలో ముందుగా పాత మల్కాజిగిరిలోని ఉజ్జయినీ మహంకాళి అమ్మవారి ఆలయంలో క్షమిత ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఓల్డ్ మల్కాజిగిరిలో ఆమె ఇంటింటికీ వెళుతూ బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్‌ను కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మల్కాజిగిరి కార్పొరేటర్ ఉరపల్లి శ్రవణ్, సీనియర్ నాయకులు రాంబాబు, బాలలింగం, వీకే మహేష్‌ముదిరాజ్, సోమశ్రీనివాస్, బక్కనాగరాజు, లక్ష్మణ్, దన్‌రాజ్‌లతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.


యాప్రాల్‌లోని మణి ఎన్‌క్లేవ్‌లో మాట్లాడుతున్న బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్


సహారాలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మన్సూరాబాద్ కార్పొరేటర్ నర్సింహారెడ్డి

క్రైస్తవుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం

● బీఆర్‌ఎస్ అభ్యర్థి తీగుళ్ల పద్మారావుగౌడ్

రెజిమెంటల్‌బజార్, మే 6 (ఆంధ్రజ్యోతి): కేంద్రంలో ఏ ప్రభుత్వం ఉన్నా వారిపై ఒత్తిడి తెచ్చి క్రైస్తవుల సంక్షేమం కోసం కృషి చేస్తానని సికింద్రాబాద్ పార్లమెంట్ బీఆర్‌ఎస్ అభ్యర్థి తీగుళ్ల పద్మారావుగౌడ్ అన్నారు. సోమవారం సికింద్రాబాద్ ఎస్‌పీజీ చర్చి పారిష్ హాల్‌లో తెలంగాణ ఫుడ్స్ మాజీ ఛైర్మన్ మేడే రాజీవ్‌సాగర్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రైస్తవుల ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... క్రైస్తవ మైనారిటీల సంక్షేమానికి బీఆర్‌ఎస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇచ్చి అభివృద్ధి చేసిందని, చర్చిలు, క్రైస్తవుల శ్మశానవాటికల అభివృద్ధి చేసిందని అన్నారు.

పార్లమెంట్ ఎన్నికలలో ఆశీర్వదించి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీఎస్ఐ, ఫ్రీమెథడిస్ట్, బాప్టిస్ట్, సాల్వేషన్ ఆర్మీ, క్యాథలిక్ అసోషియేషన్, దళిత సంఘాల ప్రతినిధులు, పాస్టర్లు లెనార్డు, తినకరాన్, ఆనంద్ కుమార్, సుదర్శన్, జాకబ్, బిషప్ జాకబ్, గడ్డం సోలోమన్, జాన్ రవీంద్ర, రాబర్ట్ సూర్యప్రకాశ్, సునీల్, డేవిడ్‌రాజ్, ఆల్ ఇండియా క్యాథలిక్ మాజీ అధ్యక్షులు ఆండ్రూ క్లైవర్ తదితరులు పాల్గొన్నారు.


పద్మారావును సత్కరిస్తున్న క్రైస్తవ సంఘ ప్రతినిధులు


అడ్డగుట్ట డివిజన్‌లో ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహిస్తున్న కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి

పద్మారావు గౌడ్‌కు ఎన్‌ఆర్‌ఐల మద్దతు

పార్లమెంట్ ఎన్నికలలో ఎన్‌ఆర్‌ఐల మద్దతు పద్మారావు గౌడ్‌కు ఉందని ఎన్‌ఆర్‌ఐ బీఆర్‌ఎస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు అనిల్ కుర్మాచలం అన్నారు. సోమవారం సికింద్రాబాద్‌లో పద్మారావు గౌడ్‌ను కలిసి ఎన్‌ఆర్‌ఐలు మద్దతు తెలిపారు.


పద్మారావు గౌడ్ కోసం అజ్మీర్ దర్గాలో ప్రార్థనలు చేస్తున్న ఇక్బాల్ ఖాన్

నివేదితకు మద్దతుగా ఎమ్మెల్యేల ఇంటింటి ప్రచారం

సికింద్రాబాద్, మే 6 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఉప ఎన్నికలో బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థిగా బరిలో ఉన్న దివంగత శాసనసభ్యుడు జి.సాయన్న కుమార్తె నివేదిత గెలుపు కోసం మల్కాజిగిరి లోక్‌సభ నియోజకవర్గంలోని ఆరు మంది బీఆర్‌ఎస్ శాసనసభ్యులు రంగంలోకి దిగారు. మాజీ మంత్రి, మేడ్చల్ శాసనసభ్యుడు సీహెచ్. మల్లారెడ్డి, మల్కాజిగిరి శాసనసభ్యుడు మర్రి రాజశేఖరరెడ్డి, కూకట్‌పల్లి శాసనసభ్యుడు మాధవరం కృష్ణారావు, కుత్బుల్లాపూర్ శాసనసభ్యుడు వివేక్, ఎల్‌బి.నగర్ శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి, ఉప్పల్ శాసనసభ్యుడు లక్ష్మారెడ్డిలు సోమవారం కంటోన్మెంట్ బోర్డు పరిధిలో ఒక్కొక్కరు ఒక్కో వార్డులో పాదయాత్ర చేశారు. కంటోన్మెంట్‌కు దశాబ్దాల పాటు సేవలందించిన సాయన్న ఆశయ సాధనకు కృషి చేసే అవకాశం నివేదితకు కల్పించాలని, సాయన్న వెన్నంటి ఉన్న నివేదితను అసెంబ్లీకి పంపాలని వారు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కంటోన్మెంట్ ఉప ఎన్నికలో బీఆర్‌ఎస్ అభ్యర్థి నివేదితను, మల్కాజిగిరి లోక్‌సభ నియోజకవర్గ అభ్యర్థి లక్ష్మారెడ్డిని లోక్‌సభ ఎన్నికల్లో గెలిపించాలని వారు కోరారు. కంటోన్మెంట్ బీఆర్‌ఎస్ ఎన్నికల ఇన్‌చార్జి రావుల శ్రీధర్‌రెడ్డి, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి, మాజీ సభ్యులు బి.అనితప్రభాకర్, పి.నళినీకిరణ్, కె.పాండుయాదవ్, ప్యారసాని భాగ్యశ్రీ శ్యామ్‌కుమార్, లోకనాథం, బోయినపల్లి మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ టి.ఎన్.శ్రీనివాస తదితరులు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.


3వ వార్డు ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే వివేక్


2వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖరరెడ్డి

తల్లి మందలించిందని యువతి ఆత్మహత్య

యూసుఫ్‌గూడ, మే 6 (ఆంధ్రజ్యోతి): తల్లి మందలించిందని ఓ యువతి ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ఈ సంఘటన మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు... కార్మికనగర్ ఎల్‌ఆర్ కిశోర్ హైస్కూల్ వెనుక ప్రాంతంలో కర్రా రవి, స్వప్న దంపతులు నివాసం ఉంటున్నారు. వీరికి జగదీష్, సాయి వైష్ణవి అనే ఇద్దరు పిల్లలు ఉన్నారు. వీరిద్దరూ ఇంటర్మీడియట్ మధ్యలో ఆపేశారు. ఈనెల 5వ తేదీ స్వప్న కూకట్‌పల్లిలోని తల్లి ఇంటికి వెళ్లింది. వైష్ణవి రాత్రి భోజనం చేయకుండా నిద్రపోతుండడంతో తల్లి కోపడింది. తరువాత వైష్ణవి పైన ఉన్న గదిలో నిద్రపోయేందుకు వెళ్లింది. 6వ తేదీ ఉదయం 5.50 గంటలకు పైకి వెళ్లిన స్వప్నకు తన కుమార్తె ఫ్యానుకు ఉరివేసుకొని కనిపించింది. వెంటనే చుట్టుపక్కల వారి సహాయంతో యూసుఫ్‌గూడ మ్యాక్స్ ఆస్పత్రికి తరలించారు.

అప్పటికే వైష్ణవి మృతి చెందినట్టు వైద్యులు ధ్రువీకరించారు. తన కుమార్తె ఇటీవల కంప్యూటర్ కోర్సు నేర్చుకునేందుకు వెళ్తుందని, తరచుగా ఆలస్యంగా రావడంతో కాస్త కోపగించుకునేదాన్నని, అంతకు మించి ఎలాంటి అనుమానం లేదని స్వప్న పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నాయకులు, కార్యకర్తలు కష్టపడి పనిచేయాలి

● డాక్టర్ లక్ష్మణ్

బౌద్ధనగర్, మే 6 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి గంగాపురం కిషన్‌రెడ్డి గెలుపు ఖాయమని, అత్యధిక మెజార్టీ కోసం నాయకులు, కార్యకర్తలు కష్టపడి చేయాలని ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్ అన్నారు. సోమవారం వారాసిగూడలోని సికింద్రాబాద్ నియోజకవర్గ బీజేపీ కార్యాలయంలో జరిగిన కోర్ కమిటీ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. అన్నిబూత్ కమిటీ సభ్యులు వారివారి ప్రాంతాల్లో పర్యటించి ఇంటింటికీ వెళ్లి గత పది సంవత్సరాల్లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలన్నారు. బీజేపీ హయంలో భారతదేశం అభివృద్ధి చెందిందన్నారు.

ఈ సమావేశంలో రాజస్థాన్ బీకనీర్ ఎమ్మెల్యే తారాచంద్ సరస్వతి, మహంకాళి సికింద్రాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి, పార్లమెంట్ ప్రబారి చంద్రశేఖర్, రాష్ట్ర కార్యవర్గసభ్యుడు పి.రవిప్రసాద్‌గౌడ్, కన్వీనర్ కందాడి నాగేశ్వరరెడ్డి, మాజీమేయర్ బండ కార్తీకారెడ్డి, ఉపాధ్యక్షుడు రాచమల్ల కృష్ణమూర్తి, కనకట్ల హరి, డివిజన్ అధ్యక్షులు హన్మంత్ ముదిరాజ్, అంబాల రాజేశ్వరరావు, ముఖ్యనాయకులు గణేశ్ ముదిరాజ్, పోచయ్య, రాముపర్మ, శ్రీధర్, సాయి దత్తు, సతీష్‌రాజ్, సేతుమహేష్ తదితరులు పాల్గొన్నారు.



వారాసిగూడ బీజేపీ కోర్‌కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్


బీజేపీ నాయకులతో కలసి ప్రచారం నిర్వహిస్తున్న యువ నాయకులు మర్రి పురూరవ రెడ్డి

కాంగ్రెస్ పార్టీవైపు ప్రజలు మొగ్గుచూపుతున్నారు

● కంటోన్మెంట్ కాంగ్రెస్ అభ్యర్థి శ్రీగణేష్

సికింద్రాబాద్, బోయినపల్లి, మే 6 (ఆంధ్రజ్యోతి): కంటోన్మెంట్ నియోజకవర్గం ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీగణేష్ గెలుపు ఖాయమైందని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన్న ప్రతాప్ పేర్కొన్నారు. ఒకటవ వార్డు పరిధిలోని వాయునగర్, సంచారపురి ఫేజ్ 1 అండ్ 2 కాలనీవాసులు, బోయినపల్లి వాకర్స్ అసోసియేషన్‌తో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీగణేష్ సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటువేసి తనతో పాటు ఎంపి అభ్యర్థి పట్నం సునీత మహేందర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు.

ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ ఆరు గ్యారంటీ పథకాల్లో ఐదింటిని అమలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీ వైపే ప్రజలు మొగ్గుచూపుతున్నారని, కాంగ్రెస్ పార్టీకి విజయవకాశాలు ఉన్నాయని తెలిపారు. మర్రి అమరేందర్ రెడ్డి, మోహన్ కుమార్, నరేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ముప్పిడి మధుకర్, ప్రభుగుప్తా, అరుణ్ యాదవ్, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

తిరుమలగిరి: కాంగ్రెస్ పార్టీ మల్కాజ్‌గిరి పార్లమెంటు అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి, కంటోన్మెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీగణేష్‌లకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ మాజీ కేంద్ర మంత్రి సర్వే సత్యనారాయణ బొల్లారంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కొత్త సంజీవరెడ్డి, నరసింహన్, అరవింద్, బాలరాజ్‌లు పాల్గొన్నారు. కాగా కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణను మహేంద్ర హిల్స్‌లోని ఆయన కార్యాలయంలో ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీగణేష్ మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. తన విజయానికి సహకరించవలసిందిగా సర్వే సత్యనారాయణను ఆయన కోరారు. ముప్పిడి గోపాల్, సంకి రవిందర్ పలువురు పాల్గొన్నారు.


కంటోన్మెంట్ ఒకటో వార్డులో ప్రచారం చేస్తున్న శ్రీగణేష్, జంపన ప్రతాప్, అమరేందర్‌రెడ్డి

తప్పిపోయిన ఇద్దరు బాలురు ..

ప్రభుత్వ హోంకు తరలింపు

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, మే 6 (ఆంధ్రజ్యోతి) : ఇంటి నుంచి పారిపోయి సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు చేరుకున్న ఇద్దరు బాలురను ప్రభుత్వ హోంకు తరలించామని సికింద్రాబాద్ ఆర్పీఎఫ్ ఎస్సై మోహక్ మహ్మద్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై వివరాలు వెల్లడించారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో సోమవారం సలీం అనే బాలుడు ఒంటరిగా నిలబడి ఉండగా, ఆ సమయంలో పెట్రోలింగ్ చేస్తున్న సికింద్రాబాద్ ఆర్పీఎఫ్ మహిళా కానిస్టేబుళ్లు వైశాలి, జ్యోతిలు బాలుడిని చేరదీసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ప్లాట్‌ఫాం నెంబరు1 లో తెలంగాణ ఎక్స్‌ప్రెస్ రైలులో దిగిన అనురాగ్ అనే బాలుడిని అదుపులోకి తీసుకుని విచారించారు. ఇంటి నుంచి సికింద్రాబాద్‌కు వచ్చారని విచారణలో వెల్లడైంది. ఇద్దరినీ చైల్డ్ వెల్ఫేర్ కమిటీకి అప్పగించి సైదాబాద్ ప్రభుత్వ హోంకు తరలించామని చెప్పారు. ఎవ్వరు కూడా పిల్లలు తల్లిదండ్రులను విడిచిపెట్టి హైద్రాబాద్‌కు రావద్దని తమ పిల్లల్ని జాగ్రత్తగా చూసుకోవాలని తల్లిదండ్రులకు ఎస్సై సూచించారు.


బాలుడిని ప్రభుత్వ హోంకు తరలిస్తున్న సికింద్రాబాద్ ఆర్పీఎఫ్ పోలీసులు

ఓటు మన హక్కు, ఓటు వేయడం మన బాధ్యత

సికింద్రాబాద్, బోయినపల్లి, మే 6 (ఆంధ్రజ్యోతి): ఓటు మన హక్కు...ఓటు వేయడం మన బాధ్యత ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును తప్పకుండా వినియోగించుకోవాలని తెలంగాణ ప్రవాసి సమాజ్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు సుభాష్ అగర్వాల్ ప్రజలకు పిలుపునిచ్చారు. గన్‌రాక్ గార్డెన్‌లోని సంస్థ కార్యాలయం ఆవరణలో ఆదివారం రాత్రి ఓటు ప్రాధాన్యతపై అవగాహన సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో విలువైనదని, దీని ద్వారా మన భవిష్యత్‌ను నిర్దేశించే పాలకులను ఎన్నుకునే అవకాశం ఉంటుందన్నారు. ఓటువేసే రోజును సెలవుదినంగా భావించరాదని, ఓటు హక్కును తమ బాధ్యతగా గుర్తించి దానిని ఉపయోగించుకోవాలన్నారు. ఎన్నికలలో ఓటు హక్కును వినియోగించుకుంటామని తెలియజేస్తూ సభకు హాజరైన సభ్యులతో ప్రమాణం చేయించారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు అజయ్ అగర్వాల్, కిషన్ శర్మ, అరుణ్ డకోటియా, నరేందర్ శర్మ, గుప్తా పాల్గొన్నారు.


ప్రమాణం చేస్తున్న తెలంగాణ ప్రవాసి సమాజ్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ఛైర్మన్ సుభాష్ అగర్వాల్

బీఆర్‌ఎస్ హయాంలోనే జవహర్‌నగర్ అభివృద్ధి

● మల్కాజిగిరి లోక్‌సభ బీఆర్‌ఎస్ అభ్యర్థి రాగిడి


జవహర్‌నగర్‌లో బీఆర్‌ఎస్ అభ్యర్థి రాగిడిలక్ష్మారెడ్డి గెలుపు కోసం మాజీ మేయర్ మేకల కావ్య ఇంటింటి ప్రచారం

జవహర్‌నగర్, మే 6 (ఆంధ్రజ్యోతి) : గత 20 ఏళ్లలో జరగని అభివృద్ధి బీఆర్‌ఎస్ వచ్చిన 10ఏళ్లలో జరిగిందని జవహర్‌నగర్ మాజీ మేయర్ మేకల కావ్య అన్నారు. మల్కాజిగిరి బీఆర్‌ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపుకోసం జవహర్‌నగర్‌లోని పలు డివిజన్‌లలో బీఆర్‌ఎస్ శ్రేణులు, కార్పొరేటర్‌లతో కలిసి మాజీ మేయర్ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. గడచిన నాలుగు నెలల కాలంలో కాంగ్రెస్ ప్రజలకు చేసిందేమీ లేదని ప్రజలు అన్నీ గమనిస్తున్నారన్నారు. ప్రజల అభివృద్ధి కోరుకునే బీఆర్‌ఎస్ పార్టీకే ఓటు వేసి బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు బుద్ధిచెప్పాలని జవహర్‌నగర్ వాసులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మహిళా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్‌రెడ్డి ఇంటింటి ప్రచారం

అల్వాల్ : మల్కాజిగిరి లోక్‌సభ బీఆర్‌ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి మద్దతుగా సోమవారం అల్వాల్ డివిజన్‌లో కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్‌రెడ్డి బీఆర్‌ఎస్ శ్రేణులతో కలిసి ఇంటింటికీ ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయంలో జరిగిన అభివృద్ధిని చూసి రాగిడి లక్ష్మారెడ్డి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆమె ప్రజలను కోరారు. గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మల్లేష్‌గౌడ్, హనుమంత్, మల్లేష్, గిరి, లింగారెడ్డి, యాదగిరిగౌడ్, మహేశ్, మధు,రాజేందర్, లింగారెడ్డి, నందిని, శ్రీమతిరెడ్డి, వీణా, సింధు, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


రాగిడి లక్ష్మారెడ్డికి మద్దతుగా అల్వాల్‌లో ప్రచారం నిర్వహిస్తున్న కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్‌రెడ్డి

అనుమానాస్పదస్థితిలో మేస్త్రీ అదృశ్యం

● ఠాణాలో భార్య ఫిర్యాదు


మేస్త్రీ వేణుగోపాల్

అడ్డగుట్ట, మే 6 (ఆంధ్రజ్యోతి): పనికోసం నెల్లూరు జిల్లా నుంచి హైద్రాబాద్‌కు వచ్చిన ఓ మేస్త్రీ అదృశ్యమైన ఘటన సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ వద్ద చోటుచేసుకుంది. గోపాలపురం పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ వేణుగోపాల్ తెలిపిన వివరాల ప్రకారం.. నెల్లూరు కలిగిరి మండలం కృష్ణారెడ్డి గ్రామానికి చెందిన కే.వేణుగోపాల్ వృత్తిరీత్యా మేస్త్రీ పనిచేస్తున్నాడు. అప్పుడప్పుడు హైద్రాబాద్‌లో పని ఉందంటే కూడా హైద్రాబాద్‌లో పనిచేసి తిరిగి నెల్లూరుకు వెళ్లిపోతాడు. ఈ క్రమంలో గత నెల 16న హైద్రాబాద్ మోయినాబాద్‌లో సైట్‌లో మేస్త్రీ పని దొరకడంతో, అదే గ్రామానికి చెందిన తనతో పాటు నారాయణ, లక్ష్మి భార్యభర్తలు ముగ్గురూ కలిసి మోయినాబాద్‌లో మేస్త్రీ పనిచేశారు. పనిపూర్తి కాగానే తిరిగి ముగ్గురూ కలిసి, గత నెల 24న నెల్లూరుకు వెళ్లేందుకు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు చేరుకున్నారు. ఈ క్రమంలో నారాయణ భార్య లక్ష్మిని రైల్వే స్టేషన్ వద్ద కూర్చోబెట్టి తాము ఇద్దరం కలిసి తినడానికి తెస్తామంటూ బయటికి వెళ్లి ఓ బ్రాందీ షాపు వద్ద నారాయణ, వేణుగోపాల్‌లు మద్యం సేవించారు. నారాయణ ఒక్కడే రైల్వే స్టేషన్ ఉన్న భార్య వద్దకు వచ్చి వేణుగోపాల్ తనకు కనిపించలేదని, అతనే వస్తాడులే అనుకుని రైల్వే స్టేషన్‌కు లోపలికి వెళ్లిపోయారు. చెన్నై రైలు రాగానే నారాయణ, భార్య లక్ష్మి ఇద్దరూ కలిసి రైలు ఎక్కారు. మరుసటి రోజు వేణుగోపాల్ భార్య కోకిల తన భర్త కోసం ఫోన్ చేస్తే స్విచ్ఛాఫ్ చేసి ఉంది. రెండు, మూడు రోజులైనా భర్త ఆచూకీ తెలియకపోవడంతో వెంటనే భార్య కోకిల గతనెల 26న కలిగిరి పోలీస్ స్టేషన్‌లో తన భర్త కనిపించడంలేదని ఫిర్యాదు చేయడానికి వెళితే అక్కడి పోలీసులు సికింద్రాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని అక్కడి పోలీసులు సలహా ఇచ్చారు. కోకిల ఈనెల 5న నార్త్‌జోన్ గోపాలపురం పోలీసులకు లిఖిత పూర్వకంగా తన భర్త కనిపించడంలేదని ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. అదృశ్యమైన వేణుగోపాల్‌కు ఎడుమ చేతిపై సరోజమ్మ, కుడి చేతిపై రమేష్ అనే పచ్చబొట్టు ఉందని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

దుండగులపై కఠిన చర్యలు తీసుకోండి

● ప్రొఫెసర్ భూపేందర్ సింగ్ రాథోడ్

అడ్డగుట్ట, మే 6 (ఆంధ్రజ్యోతి): కోరుట్ల ప్రభుత్వ ఆస్పత్రిలో పనిచేస్తున్న డాక్టర్ శ్రవణ్‌పై దాడికి పాల్పడ్డ వ్యక్తులను కఠినంగా శిక్షించాలని తెలంగాణ ప్రభుత్వవైద్యుల సంఘం కార్యదర్శి ప్రొఫెసర్ భూపేందర్ సింగ్ రాథోడ్ ప్రభుత్వాన్ని కోరారు.

సోమవారం సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రిలో ప్రభుత్వ వైద్యుల సంఘం కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కోరుట్ల ప్రభుత్వ ఆస్పత్రిలో పనిచేస్తున్న ఓ వైద్యుడిపై కొందరు దుండగులు దాడికి పాల్పడ్డారు. ఆ సమయంలో అక్కడ పోలీసులు ఉన్నప్పటికీ కొందరు దుండగులు ఆస్పత్రి వైద్యుడిపై దాడి చేయడం పోలీసుల నిర్లక్ష్యమేనన్నారు. వెంటనే దాడికి పాల్పడిన నిందితులపై వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. మీడియా సమావేశంలో అసోసియోషన్ కోశాధికారి డాక్టర్ అబ్బయ్య, వైద్యులు రవి, ఆవుల మురళీధర్‌లతో పాటు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.


గాంధీలో మీడియా సమావేశంలో మాట్లాడుతున్న గాంధీ వైద్యులు

చోరీ చేసిన బైక్‌పై మొబైల్ స్నాచింగ్, హత్య

● పాత నేరస్తుడితో పాటు మైనర్‌ని అరెస్ట్ చేసిన పోలీసులు
● వ్యసనాలకు బానిసైన వారితో మొబైల్ చోరీలు చేయిస్తున్న ముఠాలు

హైదరాబాద్ సిటీ, మే 6 (ఆంధ్రజ్యోతి): చోరీ చేసిన బైక్‌పై తిరుగుతూ మొబైల్ స్నాచింగ్ చేసి, హత్య చేసిన పాతనేరస్తుడితో పాటు అతడికి సహకరించిన మైనర్‌ను అరెస్ట్ చేసినట్లు సీపీ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. బషీర్‌బాగ్ సీసీఎస్ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేసుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. వ్యసనాలకు బానిసైన వారితో మొబైల్ స్నాచింగ్‌లు చేయిస్తున్న ముఠాలను త్వరలోనే పట్టుకుంటామని, పలు కేసుల్లో నిందితులుగా ఉన్నవారిపై పీడీ యాక్ట్‌లు నమోదు చేస్తామని చెప్పారు. నగరంలో చోరీ చేసిన మొబైల్స్‌ను కొన్ని ముఠాలు సూడాన్, శ్రీలంక, మలేషియా దేశాలకు తరలిస్తున్నాయని గుర్తించామని తెలిపారు. త్వరలోనే ఆ ముఠా సభ్యులను అరెస్ట్ చేస్తామని తెలిపారు. గుడిమల్కాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన మొబైల్ స్నాచింగ్, హత్య కేసులో నిందితుడు మహ్మద్ అజీజ్ ఖురేషి అలియాస్ సోహైల్(19)పై గతంలో పలు స్నాచింగ్ కేసులున్నాయి. గోల్కొండ రేషంబాగ్ బంజారాదర్వాజా ప్రాంతంలో నివసించే మహ్మద్ అజీజ్ ఖురేషి (19)టోలిచౌకిలోని చికెన్ సెంటర్‌లో పని చేస్తున్నాడు. ఇతడు ఓ మైనర్ సహకారంతో స్నాచింగ్‌లు చేస్తున్నాడు. రెండు రోజులు క్రితం కేపీహెచ్‌బీ పోలీస్టేషన్ పరిధిలో ఓ బైక్ చోరీ చేసి దానిపై తిరుగుతూ మైలార్‌దేవ్‌పల్లిలో ఏప్రిల్ 30న ఓ మొబైల్‌ను స్నాచింగ్ చేశారు. రాత్రి 11.30 గంటలకు అత్తాపూర్ పిల్లర్ నెంబర్ 66 వద్ద ఫుట్‌పాత్‌పై కూర్చొని ఫోన్ చూస్తున్న ఇద్దరిని గుర్తించారు. వారి వద్దకు బైక్ ఆపి మైనర్ బాలుడు సనావుల్లా చేతిలోని ఫోన్ గుంజుకున్నాడు. పారిపోతుండగా సనావుల్లా నిందితుల బైక్‌ను అడ్డుకొన్నాడు. దీంతో ఆవేశంతో ఊగిపోయిన మహ్మద్ అజీజ్ ఖురేషీ కత్తితో సనావుల్లా ఛాతీలో పొడిచి పారిపోయాడు. కత్తి గుండెలో గుచ్చుకోవడంతో సనావుల్లా అక్కడికక్కడే చనిపోయాడు. కేసును నమోదు చేసిన పోలీసులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి సీసీటీవీ ఫుటేజ్‌ల ఆధారంగా నిందితుడు అజీజ్ ఖురేషీతో పాటు మైనర్‌ను గుడిమల్కాపూర్ పోలీసులు, సౌత్‌వెస్ట్‌జోన్ టాస్క్‌ఫోర్స్ సిబ్బందితో కలిసి అరెస్ట్ చేశారు. వారి నుంచి చోరీ చేసిన బైక్, రెండు కత్తులు, మూడు ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.

జవహర్‌నగర్‌లో పోలీసుల ఫ్లాగ్ మార్చ్

జవహర్‌నగర్, మే 6 (ఆంధ్రజ్యోతి): ప్రజాస్వామ్యంలో ఓటుహక్కు ఎంతో విలువైనదని, లోక్‌సభ ఎన్నికల్లో ప్రజలు ఎలాంటి భయభ్రాంతులకు లోనుకాకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటుహక్కు వినియోగించుకోవాలని జవహర్‌నగర్ ఎస్‌హెచ్‌వో నాగరాజు తెలిపారు. జవహర్‌నగర్ కార్పొరేషన్ పరిధిలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు ఉన్న సాయిబాబానగర్, వంపుగూడ, మహంకాళి దేవాలయం, ముత్తుస్వామికాలనీ, యాప్రాల్, జై జవాన్‌నగర్, ఎల్లారెడ్డిగూడాలో పోలీసులు, కేంద్ర బలగాలతో కలసి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రజలు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


బాలాజీనగర్‌లో ఫ్లాగ్‌మార్చ్‌లో జవహర్‌నగర్ పోలీసులు

'మాట ఇస్తే తప్పని నేత సీఎం రేవంత్‌రెడ్డి'

ఎల్‌బీనగర్, మే 6 (ఆంధ్రజ్యోతి): మాట ఇస్తే తప్పని నేత సీఎం రేవంత్‌రెడ్డి అని రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి అన్నారు. కర్మన్ ఘాట్‌లోని వేడుక కన్వెన్షన్‌లో తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఆర్యవైశ్య ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఏర్పాటు చేయగానే నిధులతో కూడిన ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేశారన్నారు. ఆర్యవైశ్యులు కాంగ్రెస్‌కి అండగా నిలవాలని ఆయన కోరారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతగా రాష్ట్రంలోని ఆర్యవైశ్యులను సంఘటితం చేసి కాంగ్రెస్‌కి మద్దతు ఇస్తున్నట్లు అమరవాది లక్ష్మీనారాయణ తెలిపారు. మల్కాజిగిరిలో సునీతామహేందర్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించేందుకు తాము కృషి చేస్తున్నామని ఆయన తెలిపారు.

కార్యక్రమంలో కార్పొరేటర్ దరిపల్లి రాజశేఖర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ ముద్రబోయిన శ్రీనివాస్‌రావు, ముద్దగోని రామ్మోహన్‌గౌడ్, రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వెంకటేశం, కర్మన్‌ఘాట్ హనుమాన్ ఆలయ ఛైర్మన్ రఘుమారెడ్డి, జైపాల్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, కిరణ్‌కుమార్, రమాకాంత్, కొత్త రవికుమార్, ఉప్పల శ్రీను, వెంకటేశ్, ఆలంపల్లి శ్రీనివాస్, శివాజీ పాల్గొన్నారు.